## నేడు, రేపు మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

సంగెం, జూన్ 23 : మండలంలోని గవిచర్ల మోడల్‌స్కూల్, జూనియర్ కళాశాలలో మంగళ, బుధవారాల్లో స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. 6,7,8,9 తరగతులతో పాటు ఇంటర్మీడియట్ ఎంపీసీ, సీఈసీ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు గణేశ్‌కుమార్ 8374977904, సాంబయ్య 9492643013 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## రేపు కొత్తవాడలో ఉచిత వైద్య శిబిరం

పోచమ్మమైదాన్, జూన్ 23 : శ్రీ మహాదేవ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం కొత్తవాడలోని పద్మశాలీ వెల్ఫేర్ ట్రస్ట్ కమ్యూనిటీ హాల్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సొసైటీ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

IN THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT: HYDERABAD
TRCRLP No. 36 OF 2025

Between:
PulyalaSahithi @ Jyothi and two others ...PETITIONERS
AND
The State of Telangana and two others ...RESPONDENTS

NOTICE

To
1. Pulyala Arun Kumar, S/o. Late. Raji Reddy, Aged 42 years, Occupation: Real Estate Business,
2. Pulayal Manemma, W/o. Late. Raji Reddy, Aged 60 years, Occupation: House hold,
Both are residents of H.No. 1-78, Tharalapally Village, Khajipet Mandal, Warangal District (presently Hanumakonda District). ...Respondent No.2 and 3

Please take notice that the above named Petitionershave filed TRCRLP to transfer the DVC No. 25 OF 2019 on the file of Additional Judicial Magistrate of First Class, at Husnabad to the Court of Principal Junior Civil Judge cum Additional Metropolitan Magistrate, Medchal Malkajgiri District, at LB Nagar. The TRCRLP case is stands posted for your (Respondent No.2 and 3) appearance on 14.07.2025 at 10.30 A.M. before the Hon'bleHighCourt. As such you are hereby required to appear either in person or through Advocate, failing which the matter will be decided as per law.

// By order of the Court //
Sd/- M/s. MUNGI SARASWATHI REDDY
Advocate, (15182),
O/o. Flat.No.6, 1st Floor, 2-2-1130/26/A/1, Street No.5, Sowjanya Mansion, Prashanthi Nagar, Shivam Road, Vidhyanagar, Hyderabad -500044, Contact No. 9948738634.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client NASEERA SULTANA, W/o. shaik Imam, Age: 58 Years, Occupation: House Wife, R/o. H.No. 11-23-1844, L.B. Nagar, Warangal District has entered into an agreement of sale with the vendor by name SYED JILANI, S/o. Syed Khaja, age: 52 years, Occupatrion: Driver, R/o. H.No. 11-23-1859, L.B. Nagar, City and District Warangal to purchase the house with open place bearing Greater Warangal Municipal Corporation H.No. 11-23-1859, admeasuring to extent of 193.00 Sq. Yards or 161.36 Sq. consisting of four rooms one kitchen situate at L.B. Nagar, City and District Warangal, bounded on East: House No. 11-23-1860 of Syed Afzal, West: House No. 11-23-1858 of Md Hussain & Ghousia Begum, Narth: 12'-0" Wide C.C Road, South: House of Ghousiya Begum, its title deed Gift Deed wide Document No. 2565/2016, Dated 01-03-2016, before the Joint Sub Registrar, Warangal (Fort) and paid Advance sale consideration amount to the said vendor on 12-06-2025. If any person or persons have any objection or claims in respect of the above said property or its transaction may approach the under-signed within (7) Days from the date of publication of this notice along with the relevant documents, failing which my clinet will complete the sale transaction and get registered the above said property and thereafter no objection or claims will be entertained.

Sd/- MD. YOUSUF ALI,
MD. FAROOQ ALI
Advocates,
H.No. 9-2-48/1, Charbouli, Warangal Dist.
Cell: 9849226367, 9949226367
Date: 23-06-2025

## చౌటపల్లి ఏఎల్‌ఎంపై కేసు

పర్వతగిరి, జూన్ 23 : మండలంలోని ఏనుగల్ శివారు ఎంజీ తండాకు చెందిన విద్యుత్ తాత్కాలిక ఉద్యోగి అసావత్ బాలాజీ కాళ్లు పోవడానికి కారణమైన చౌటపల్లి ఏఎల్‌ఎం నిశాంత్ వర్మపై కేసు నమోదైంది. బాలాజీ భార్య లలిత ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బోగం ప్రవీణ్ సోమవారం తెలిపారు. కాగా, ప్రమాదానికి కారకుడైన ఏఎల్‌ఎం నిశాంత్ వర్మను విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధుల నుంచి తొలగించినట్లు డీఈ భిక్షపతి తెలిపారు.

## మట్టి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు

గీసుగొండ, జూన్ 23 : మండల కేంద్రంలోని గొల్లకుంట చెరువులో అర్ధరాత్రి అక్రమ మట్టి తవ్వకాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. అనుమతి లేకుండా ఇటుక బట్టీలకు చెరువులోని నల్లమట్టిని తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి జేసీబీతో పాటు ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించగా వాటిని ఎస్సై ప్రశాంత్‌బాబు సీజ్ చేశారు. అలాగే, జేసీబీ, ట్రాక్టర్ యజమానులు శివరాత్రి సురేశ్, ఒర్సు ప్రవీణ్‌పై కేసు నమోదు చేశారు. గ్రామస్తులు ప్రమోద్, రఘు, శ్రీకాంత్ పాల్గొన్నారు. కాగా, ఎమ్మెల్యే మట్టి తవ్వకాలకు అనుమతులు తీసుకోవద్దని, తానే పోలీసులకు చెప్పి రెక్వెస్ట్ లెటర్ ఇస్తానని కార్యకర్తలకు చెప్పడం గమనార్హం.


వరంగల్ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న పెన్షనర్లు


కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

# కలెక్టరేట్‌లో నిరసనలు, ధర్నాలు

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- గ్రీవెన్స్‌కు తరలివచ్చిన వివిధ ప్రాంతాల ప్రజలు
- వినతులు స్వీకరించిన కలెక్టర్


నిరసన తెలుపుతున్న రాయపర్తి గ్రామానికి చెందిన రైతులు

ఖిలావరంగల్, జూన్ 23 : వరంగల్ కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో వినతులు ఇవ్వడానికి వచ్చిన పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని సోమవారం బయట కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. పొలాల్లో తరతరాలు ఉన్న బాటను కొంత మంది కబ్జా చేసి వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు బాట లేకుండా చేశారని ఆరోపిస్తూ రాయపర్తి మండల కేంద్రానికి చెందిన రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. సాగు కోసం ట్రాక్టర్లు, గొడ్లు వెళ్లేందుకు దారి లేకుండా చేశారని, దీంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికే దీనిపై కలెక్టర్‌కు మూడుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతు ఎల్లయ్య ఆరోపించారు. మూడు తంతెల నాటి బాట నక్షలో లేకుండా పోయిందని, ఆరుగురు వ్యక్తులు బాట లేకుండా చేసి, 37 మంది రైతులను ఆగం చేస్తున్నారని రైతు పోగుల రాజమల్లు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరి పొలాలకు బాటను ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

**పాత పెన్షన్ పథకాన్ని కొనసాగించాలి**

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. ఉద్యోగుల పెన్షన్‌కు ఎసరు పెట్టే యత్నం కేంద్రం చేసిందని ఆరోపించారు. వేల సంఖ్యలో పెన్షనర్ల సంతకాలు సేకరించి దేశ వ్యాప్తంగా కలెక్టర్ల ద్వారా ప్రధానికి లేఖలు పంపిస్తున్నట్లు సంఘం బాధ్యులు తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కే సుధీర్ బాబు, ఎన్ సదానందం, పెద్దయ్య, మనోహర్, వీరస్వామి, వీరయ్య, సాంబయ్య, ప్రకాశ్, రమేశ్ పాల్గొన్నారు.

**నిధులు విడుదల చేయాలి**

రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు విడుదల చేయాలని ఏబీఎస్‌ఎఫ్, ఏఐఎస్‌ఎఫ్, డీఎస్‌యూ, స్వేరోస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడేళ్లుగా నిధులు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను అనుమతించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బోట్ల నరేశ్, శరత్, పార్థసారథి, గుర్రం అజయ్, శనిగరపు రాజేంద్రప్రసాద్, ఒంటరి చక్రి పాల్గొన్నారు.

**డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి**

తన రెండు కాళ్లు పోయేందుకు కారణమైన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా వెంకటాపురం మండలం నర్సాపురానికి చెందిన గుర్రం శ్రీహరి సోమవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు వినతి పత్రం సమర్పించారు. ఫారెస్ట్ బేస్ క్యాంపులో పనిచేస్తున్న క్రమంలో కాలిపై కురుపు ఏర్పడితే నల్లబెల్లికి చెందిన డాక్టర్ ములుగులో క్లీనిక్ నిర్వహిస్తుండగా అతడి వద్ద ఐదేళ్ల క్రితం వైద్యం చేయించుకున్నట్లు తెలిపారు. అయితే, కాలు ఇన్ఫెక్షన్ అయి తొలిగించారని, అలాగే, నాలుగు నెలల క్రితం రెండో కాలికి కూడా కురుపు అయితే సదరు డాక్టర్ చికిత్స చేసినప్పటికీ నయం కాకపోవడంతో హనుమకొండలోని ఓ దవాఖానకు వెళ్లితే రెండో కాలు కూడా తొలిగించారని పేర్కొన్నారు. ఓవర్ డోస్ ఇంజక్షన్ వల్లనే రెండు కాళ్లు తొలగించాల్సి వచ్చిందని వైద్యులు చెప్పారని, వచ్చిరాని వైద్యం చేసిన వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలి : కలెక్టర్

ఖిలావరంగల్ : ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులకు ముందుగా ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 121 దరఖాస్తులు రాగా ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు చెందినవి 53 కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అలాగే దరఖాస్తు పరిష్కరించిన తర్వాత వివరాలను దరఖాస్తుదారుడి మొబైల్‌కు చేరేలా చూడాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి చేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ, ఆరోగ్య, విద్యా తదితర శాఖలు కార్యాచరణ రూపొందించి నిర్ణీత గడువులో పనులు చేయించాలన్నారు. జిల్లాలోని హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాల్లో నీళ్ల ట్యాంకులు శుభ్రంగా ఉంచాలని డీఈవోను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, ఆర్డీవో ఉమారాణి, డీపీవో అనురాధ, సీపీవో నీరజ, ఏవో విశ్వప్రసాద్, ఖిలావరంగల్, వరంగల్ తహసీల్దార్లు నాగేశ్వర్‌రావు, ఇక్బాల్ పాల్గొన్నారు.

## రైలు నుంచి పడి ఒకరి మృతి

ఖిలావరంగల్, జూన్ 23 : రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గుర్తు తెలియని ప్రయాణికుడు మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి నెక్కొండ, ఎల్గూరు రైల్వేస్టేషన్ల మధ్య గేటుపల్లి తండా సమీపంలో జరిగింది. వరంగల్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ ఎస్ రవీందర్‌రెడ్డి కథనం ప్రకారం.. సుమారు 60 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి గుర్తు తెలియని రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు గేటుపల్లి తండా సమీపంలోని పట్టాల మధ్య పడి అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే అధికారుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురిలో భద్రపరిచి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, ఆచూకీ తెలిసిన వారు ఎంజీఎం లేదా వరంగల్ రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

## మైలారంలో చైన్ స్నాచింగ్

రాయపర్తి, జూన్ 23 : మండలంలోని మైలారంలో సోమవారం తెల్లవారుజామున చైన్ స్నాచింగ్ జరిగింది. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మైలారం గ్రామానికి చెందిన తుమ్మ సావిత్రమ్మ వృద్ధ దంపతులు ఆరుబయట నిద్రించారు. సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని ఆగంతకులు ఇంట్లోకి ప్రవేశించి సావిత్రమ్మ మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును అపహరించుకు పోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఘటనా స్థలిని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ కొమ్మూరి శ్రీనివాస్‌రావు, ఎస్సై ముత్యం రాజేందర్ సందర్శించారు. బాధితుల నుంచి వివరాలు సేకరించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## పొగాకు ఉత్పత్తుల పట్టివేత

వరంగల్ చౌరస్తా, జూన్ 23 : నగరంలో సోమవారం దాడులు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిషేధిత పొగాకు ఉత్పత్తులను పట్టుకున్నారు. మట్టెవాడ స్టేషన్ పరిధిలో కాకతీయ టాకీస్ ఎదురుగా ఉన్న ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రూ.1.02లక్షల విలువ కలిగిన ఉత్పత్తులను పట్టుకుని, వాటిని విక్రయిస్తున్న ధీరజ్ కొలారియాను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం గుట్కాలతో పాటు నిందితుడిని మట్టెవాడ పోలీసులకు అప్పగించినట్లు వివరించారు.

## మద్యం మత్తులో హల్‌చల్

పోచమ్మమైదాన్, జూన్ 23 : మద్యం మత్తులో ఓ యువకుడు ద్విచక్రవాహనం నడుపుతూ హల్‌చల్ చేసిన ఉదంతం సోమవారం కొత్తవాడ 80 ఫీట్ల రోడ్డులోని చోటు చేసుకుంది. వరంగల్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు చెందిన ఉద్యోగి మద్యం తాగి వాహనం నడుపుతూ ఒకరిని ఢీకొట్టడమే కాకుండా సదరు వ్యక్తి కాలర్ పట్టుకుని బెదిరించడంతో స్థానికులు ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు చేయగా, అధిక మోతాదులో మద్యం సేవించినట్లు గుర్తించి, వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో సదరు యువకుడు పోలీసులపైకి దురుసుగా ప్రవర్తించాడు. తనది ఉల్లిగడ్డ దామెర మండలమని, తాను డాన్‌ను అని, భద్రకాళి అడ్డా అంటూ పోలీసు అధికారులు, రాజకీయ నాయకుల పేర్లు చెబుతూ నానా హంగామా చేశాడు. కాగా, అతడు నేత్ర వైద్యశాల సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు చెందిన యూనిఫాం ధరించి ఉన్నాడు.

## మెడికల్ కాలేజీ అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**సమీక్ష సమావేశంలో కలెక్టర్ సత్యశారద**


నర్సంపేట మెడికల్ కాలేజీని పరిశీలిస్తున్న కలెక్టర్

నర్సంపేట, జూన్ 23 : వైద్య కళాశాలలో వసతులు, సిబ్బంది నియామకాలు ఇతర అత్యవసర అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం నర్సంపేటలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఆమె సందర్శించారు. అనంతరం కళాశాల ఏర్పాట్లుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలేజీని సమర్ధవంతంగా నిర్వహించేందుకు కావాల్సిన సిబ్బంది నియామకం, ఇతర అవసారాల గురించి చర్చించారు. జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఎంహెచ్‌వో సాంబశివరావు, ప్రిన్సిపాల్ మోహన్‌దాస్, సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్ పాల్గొన్నారు.

**బీసీ వెల్ఫేర్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం**

నల్లబెల్లి : బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పుష్పలతపై కలెక్టర్ డాక్టర్ సత్యశారద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ స్థానిక బీసీ హాస్టల్‌ను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా భవనం పైకప్పు పెచ్చులూడి పడడాన్ని గమనించిన కలెక్టర్ తాను పరిశీలనకు వస్తున్నాని తెలిసినా జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అందుబాటులో ఉండకపోవడంపై మండిపడ్డారు. విధుల్లో అలసత్వం వహిస్తున్న అధికారిని వెంటనే సంబంధిత శాఖ మంత్రికి అటాచ్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. దెబ్బతిన్న హాస్టల్ భవనాన్ని 15 రోజుల్లో మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎస్సీ హాస్టల్స్ జిల్లా అధికారి భాగ్యలక్ష్మి, హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో నర్సింహమూర్తి, ఎంపీవో రవి, వార్డెన్ రాకేశ్, కార్యదర్శి దర్మేంధర్ పాల్గొన్నారు.


తహసీల్ ఆఫీసు ఎదుట రోడ్డుపై నిరసన తెలుపుతున్న రమేశ్

## ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ కార్యకర్త ధర్నా

చెన్నారావుపేట, జూన్ 23: గత 20 ఏళ్లుగా పార్టీలో పనిచేస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ కార్యకర్త ధర్నా చేశాడు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ము తండా పరిధిలోని వాల్య తండాకు చెందిన బోడ రమేశ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై బైఠాయించాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ..వాల్య తండా గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని తానే పేర్లు సేకరించి అధికారులకు ఇచ్చాను. తాను మట్టి గోడల ఇంట్లో నివసిస్తున్నా గ్రామంలోని ఓ లీడర్ తనకు ఇందిరమ్మ ఇల్లు రాకుండా ఆపాడు. గత 15 రోజులుగా అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మీ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులతో లెటర్ రాయించుకొస్తేనే ఇల్లు మంజూరు చేస్తామని అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనది పేద కుటుంబమని, తనకు అధికారులు న్యాయం చేసి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు.

## నగరంలో ఒలింపిక్ డే రన్

కాశీబుగ్గ, జూన్ 23 : అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా సోమవారం పోచమ్మమైదాన్ నుంచి ఓసిటీ స్టేడియం వరకు ఒలింపిక్ డే రన్ నిర్వహించారు. జడ్పీ సీఈవో రాంరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా రంగం ద్వారా కేవలం ఆరోగ్యమే కాకుండా దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంచవచ్చన్నారు. తల్లిదండ్రులు కుడా తమ పిల్లలను క్రీడలు ఆడేలా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కైలాస్‌యాదవ్, రైసింగ్ సన్ విద్యాసంస్థల చైర్మన్ షణ్ముఖచారి, డీవైఎస్‌వో సత్యవాణి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం ఓసిటీ స్టేడియంలో క్రీడాకారులకు చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా మెడల్స్ అందజేశారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శాంక్వర్**


గురుకుల విద్యార్థులతో డీసీపీ అంకిత్ కుమార్ శాంక్వర్

నర్సంపేట/వర్ధన్నపేట/పర్వతగిరి/నెక్కొండ/గీసుగొండ, జూన్ 23 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శాంక్వర్ సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నర్సంపేట మండలంలోని లక్నెపల్లి బిట్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే, నర్సంపేట తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. విద్యార్థులతో కలిసి కింద కూర్చొని ముచ్చటించారు. ఏసీపీ పున్నం రవీందర్, టౌన్ సీఐ లేతాకుల రఘుపతి రెడ్డి, ఎస్సైలు అరుణ్‌కుమార్, రవికుమార్ పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ పాల్గొని మాట్లాడారు. ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ శ్రీనివాస్, ఎస్సై చందర్ పాల్గొన్నారు. పర్వతగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై ఎంఈవో లింగారెడ్డి, ఎస్సై బోగం ప్రవీణ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. హెచ్‌ఎం పాక రమేశ్, ఎమ్మార్సీ సీసీవో జయరావు పాల్గొన్నారు. నెక్కొండలోని మాంటిస్సోరీ పాఠశాలలో సైబర్ క్రైమ్స్ గురించి సీఐ శ్రీనివాస్ వివరించి, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ట్రైనీ ఎస్సై కల్యాణ్, డైరెక్టర్ తాటిపర్తి అంజన్‌రెడ్డి, ఆర్ ఆనందరావు పాల్గొన్నారు. గీసుగొండ మండలం మచ్చాపురంలోని ప్రగతి హైస్కూల్‌లో విద్యార్థులకు ఎస్సై కుమార్ అవగాహన కల్పించారు.

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**


కొమురయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, జూన్ 23 : మండలంలోని పలు గ్రామాల్లో బాధితులను అధైర్యపడొద్దని, భవిష్యత్‌లో బీఆర్‌ఎస్ పక్షాన అండగా ఉంటూ ఆదుకుంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త పెద్దగోని కొమురయ్య సోమవారం అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కొమురయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు రంగు కుమార్, పూస మధు, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, నాగపురి సోమయ్య, చిలువేరు సాయిగౌడ్, చేగూరి మల్లేశం, అంద్రెడ్డి యాకూబ్‌రెడ్డి, జగదీశ్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపాలి

**గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్**

వరంగల్, జూన్ 23 : ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 133 వినతులు వచ్చాయి. అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, రాజేశ్వర్, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఇన్‌చార్జి ఎస్‌ఈ శ్రీనివాస్, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, డీఎఫ్‌వో శంకరలింగం, హెచ్‌వో రమేశ్, ఎంహెచ్‌వో రాజేశ్, టీవో రామకృష్ణ పాల్గొన్నారు.

**న్యాయం చేయాలని బైఠాయింపు..**

ఎనుమాములలో 14వ డివిజన్ కార్పొరేటర్ భర్త తమ స్థలాన్ని కబ్జా చేసి నిర్మిస్తున్న కట్టడాన్ని నిలిపివేయాలని గ్రీవెన్స్ హాల్ ఎదుట బాధితులు బైఠాయించారు. మున్సిపల్ అధికారులు నిర్మాణాన్ని నిలిపివేయాలని నోటీసులు అంటించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కమిషనర్ న్యాయం చేయాలని నినాదాలు చేశారు.

**సొమ్మసిల్లి పడిపోయిన ఏఎస్సై..**

గ్రీవెన్స్‌కు పెద్ద ఎత్తున బాధితులు రావడంతో తోపులాట జరిగింది. ఒక వైపు నుంచి ఎంట్రీ మరో వైపు ఔటింగ్ ఇచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట అయినా పెద్ద ఎత్తున బాధితులు ఉన్నారు. లోపలికి తోసుకొని వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో సెక్యూరిటీ గార్డుకు స్వల్ప గాయాల కాగా, మట్టెవాడ ఏఎస్సై సొమ్మసిల్లి పడిపోయారు.

**తాగునీరు కలుషితం కాకుండా చూడాలి..**

తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ఇంజినీర్లను ఆదేశించారు. కేయూసీ, దేశాయిపేట ఫిల్టర్‌బెడ్‌లను ఆమె తనిఖీ చేశారు. నీటి లభ్యత, నాణ్యత నిర్ధారణ పరీక్షలను పరిశీలించారు. ఈఈలు రవికుమార్, శ్రీనివాస్, డీఈలు రాజ్‌కుమార్, కార్తీక్ రెడ్డి, ఏఈలు హరికుమార్, సరిత, శానిటరీ సూపర్‌వైజర్ నరేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బాషానాయక్, అనిల్ పాల్గొన్నారు. అలాగే, బాలసముద్రంలోని ఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల, వరంగల్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూంలోని అగ్నిమాపక యంత్రాలను కమిషనర్ పరిశీలించారు. డీఎఫ్‌వో శంకరలింగం పాల్గొన్నారు.

## దేశాయిపేటలో రక్తదాన శిబిరం

పోచమ్మమైదాన్, జూన్ 23 : వరంగల్ దేశాయిపేటలో డాక్టర్ పాలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వరల్డ్ వైజ్ కన్జ్యూమర్స్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ కరుకాల అనితారెడ్డి పాల్గొని ప్రారంభించారు. మనోకరన్, కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషీ, పాస్టర్ సుభాష్, పప్పు శ్రీనివాస్, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు, డాక్టర్ కంకల మల్లేశం, డాక్టర్ టీ భరత్‌కుమార్, డాక్టర్ మనోహర్, మాజీ కార్పొరేటర్లు జన్ను అహరోన్, దామెర సర్వేశ్, జన్ను పూర్ణప్రసన్న, జన్ను పాలీ ఫౌండేషన్ ప్రతినిధులు జన్ను క్రాంతి, మై ఛాయిస్ ఫౌండేషన్ ప్రతినిధులు జోయల్ పాల్, నాయకులు జన్ను అనిల్, సాల్మన్, సాత్విక్, వంశీ, బెనహర్ పాల్గొన్నారు. అలాగే, ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలను అనితారెడ్డి సందర్శించారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

**పోతిరెడ్డిపల్లిలో పశువైద్య శిబిరం**

రాయపర్తి : ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ సారథ్యంలో సోమవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మెన్ నరుకుడు వెంకటయ్య హాజరయ్యారు. పశు వైద్యాధికారి వీరగోని శృతి, వైస్ చైర్మెన్ సరికొండ కృష్ణారెడ్డి, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌రాజు, డైరెక్టర్లు దామోదర్, మహ్మద్ ఖాజామియా, రైతులు పాల్గొన్నారు.


రాయపర్తిలో కేక్‌ను కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## నిస్వార్థ సేవకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, జూన్ 23 : పేదల సంక్షేమం కోసం ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్షలు ఖర్చు చేస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, చేరికల కమిటీ మండల కన్వీనర్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి నిస్వార్థ ప్రజా సేవకుడని బీఆర్‌ఎస్ నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, లేతాకుల మధూకర్‌రెడ్డి, పూస మధు అన్నారు. సోమవారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంతో పాటు బస్టాండ్ సెంటర్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి, పటాకులు కాల్చారు. కార్యక్రమంలో నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గారె నర్సయ్య, పరుపాటి రవీందర్‌రెడ్డి, గాదె రవీందర్‌రెడ్డి, కందికట్ల స్వామి, కుక్కల భాస్కర్, బొడ్డు రంగయ్య, చెడుపాక కుమార్, మామిండ్ల సంపత్‌కుమార్, మహ్మద్ అక్బర్, గజవెల్లి ప్రసాద్, యూసఫ్, రాంచందర్, సతీశ్‌యాదవ్, లక్ష్మణ్, ఉబ్బని సింహాద్రి ఉన్నారు.

## విద్యార్థులకు నగదు పారితోషికం

నెక్కొండ, జూన్ 23 : నెక్కొండ మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తన తల్లిదండ్రులు చల్లాయశోద-వీరయ్య, సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి జ్ఞాపకార్థం చల్లా రఘోత్తంరెడ్డి సోమవారం నగదు పారితోషికం అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన సరస్వతికి రూ.5000, ద్వితీయ స్థానం పొందిన చరణ్‌కు రూ.3000, తృతీయ స్థానం పొందిన రాకేశ్‌కు రూ.2000 అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రంగారావు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, గ్రామస్తులు నేతుల సారంగపాణి, తాల్లపల్లి భాస్కర్, జన్ను రవి, కక్కెర్ల నాగయ్య, రామారపు విజయ్, దొంగల ఐలయ్య పాల్గొన్నారు.

## ఈ నామ్ పద్ధతిని రద్దు చేయాలి

కాశీబుగ్గ, జూన్ 23 : వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో అమలవుతున్న ఈ నామ్ పద్ధతిని రద్దు చేయాలని కోరుతూ జేడీఎం ఉప్పుల శ్రీనివాస్‌కు రైతు సంఘాల నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. మార్కెట్ పరిధిలో పసుపు యార్డులో కొంత కాలంగా ఈ నామ్ అమలు చేస్తుండడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ఒకసారి బిడ్డింగ్ అయిన తర్వాత రైతు సరుకులను వ్యాపారి కొనకపోతే మరోసారి బిడ్డింగ్ చేసే అవకాశం లేనందున మరుసటి రోజు వరకు పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారన్నారు. పాత పద్ధతినే సరుకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, సుదమల్ల బాస్కర్, వల్లందాస్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ దినపత్రికకు | 14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా
తెలంగాణ ప్రజల పక్షాన నిలబడుతూ
తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని పెంచిన మన
నమస్తే తెలంగాణ దినపత్రిక 14 వసంతాలు
పూర్తి చేసుకుని 15వ వసంతంలోకి
అడుగిడుతున్న సందర్భంగా దినపత్రిక
యాజమాన్యానికి, సిబ్బందికి,
పాత్రికేయులకు, పాఠకులకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మీ శ్రేయోభిలాషి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER
★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

CHANGE OF NAME
★I, SADIQUA PARVEEN (Old Name) H.No. 14-3-23, Panjetan Street, Mandi Bazar Warangal Dist. T.G. I have changed My name from SADIQUA PARVEEN to SADEQUA PARVEEN (New Name) D/o MOHAMMED ABDUL QUADAR for all future purposes.
NTW-6718

VEHICLES FOR SALE
★AP24TA 3762 - YAKAIAH TALLAPELLY -EICHER 11.10 FBT 2011. AUCTION DATE: 28-06.2025, VENUE: Shriram Automall India Ltd, Bollikunta, Warangal. Cont: Shriram Finance Limited, H.No. 6-2-7/35-B, 3rd Floor, Hyderabad Road, Jangaon. Cell - 9985217519.
NTW-15658

గమనిక
[illegible]

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565